# విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 19, ఏప్రిల్ - 2024 4 పేజీలు


## సర్వేపల్లిలో మంత్రి కాకాణికి బిగ్ షాక్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** వైసీపీకి నేతలు రాజీనామాచేసి 150 కుటుంబాలతో తెలుగుదేశంపార్టీలో చేరారు. ముత్తుకూరు మండలం పైనాపురం సర్పంచ్ కావలి విజయ కుమార్ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఖాతాలో పడ్డారు. మరో పంచాయతీ విజయకుమార్ లాంటి కీలక నాయకులు కూడా వైసీపీని వదిలేస్తుండటంతో దిక్కుతోచని స్థితికి కాకాణి.వున్నట్లు తెలిసింది. సర్వేపల్లిలో తన పడవ మునిగిపోతోందని తెలిసినా అసత్య ప్రచారాలతో నెట్టుకొచ్చేప్రయత్నంలో గోవర్ధన్ రెడ్డి క్షేత్రస్థాయిలో కాకాణిపై ఉన్న వ్యతిరేకత కళ్లకుకట్టినట్టు కనిపిస్తోంది. ఆయనచెప్పే కథలు వినకుండా టీడీపీలో చేరిపోతున్న వైసీపీ కీలక నాయకులు, కార్యకర్తలు పైనా పురంసర్పంచ్,కావలి విజయకుమారతో పాటు ఆయన అనుచరులకు సర్వేపల్లి టీడఅభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. తెలుగు దేశం పార్టీలోచేరిన వారిలో బూదూరు కృష్ణయ్య, మల్లిక వెంకయ్య, సుబ్బమ్మ, స్వాతి, పట్రా సుధాకర్, కవరగిరి వెంకటేశ్వర్లు, తుపాకుల పావని, తదితరులు పాల్గొన్నారు

## ప్రారంభమైన నామినేషన్ల ఘట్టం

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ నారాయణన్ వెల్లడించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని శంకరన్ హాల్‌లో జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, ఎస్.పిఆరిఫ్ హఫీస్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు నుండి నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో ఎన్నికల నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈనెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఎన్నికల నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈనెల 26వ తేదీన నామినేషన్లు పరిశీలన,29వ తేదీననామినేషన్ల ఉపసంహరణ జరుగుతుందన్నారు.ఎన్నికల నామినేషన్లుశలవు దినములలో నామినేషన్లు తీసుకోవడం జరగదన్నారు.మే13వ తేదీన జిల్లాలో ఎన్నికలు జరుగుతాయన్నారు. ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదీన జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లాలో జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని ఆయన చెప్పారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను పరిశీలించడానికి వ్యయ పరిశీలకులుఇప్పటికే జిల్లాకు వచ్చారన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు, పోలీసు పరిశీలకులుఈ నెల 24 వ తేదీన జిల్లాకు వస్తారన్నారు. నెల్లూరు జిల్లాలో మే 13వ తేదీన పోలింగ్ జరుగుతుందన్నారు. జిల్లాలో ఎన్నికల పోలింగ్ ఉదయం 7 గంటలనుండి సాయంత్రం 6 గంటలకు జరుగుతుందన్నారుజిల్లాలో గురువారం నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక నామినేషన్ వేయడం జరిగిం దన్నారు.జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాలలో 9 మంది 14నామినేషన్లు వేయడం జరిగిందన్నారు. ఈసమా వేశంలో

2

## తొలిరోజు అసెంబ్లీకి 9, పార్లమెంట్‌కు ఒక నామినేషన్ దాఖలు

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురువారం నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. తొలి రోజున నెల్లూరు జిల్లాలో పార్లమెంటుకు ఒక నామినేషన్ దాఖలు కాగా మిగిలిన అసెంబ్లీ నియోజకవర్గాలకు మొత్తం9 నామినేషన్లు దాఖలయ్యాయి. అందులో ప్రధాన పార్టీలకు సంబంధించి కోవూరు నుంచి తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి. వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థిగా నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, నల్లపురెడ్డి రంజిత్ కుమార్ రెడ్డి, కావలి నుండి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి. రామిరెడ్డి ఆదిలక్ష్మి నామినేషన్ దాఖలు చేయగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థికోటంరెడ్డి శ్రీధర్రెడ్డినామినేషన్ దాఖలు చేశారు.ఆత్మకూరులో, కావలిలో ఇద్దరు ఇండిపెండెంట్ లు దీనితో మొత్తం నెల్లూరు జిల్లాలో అసెంబ్లీకి సంబంధించి14 సెట్ల నామినేషన్లు వచ్చాయన్నారు. అదేవిధంగా నెల్లూరు పార్లమెంటుకు సంబంధించి రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి ఎస్కే మహబూబ్ బాషా నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా తొలి నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఈ నామినేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఒక కోవూరు నియోజకవర్గంలో

తప్పిన మిగతా అన్నిచోట్ల ప్రశాంతంగానే జరిగింది. కోవూరులో ప్రధాన పార్టీ అభ్యర్థులు ఇరువురు ఒకటే రోజు నామినేషన్ దాఖలు చేయడంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగ ప్రవేశ చేసి ఇరువర్గాలను చెదరగొట్టి

అక్కడనుంచిపంపించివేశారు. నామినేషన్,ప్రక్రియత ొలిరోజుప్రశాంతంగాముగించారు.

### కోవూరు ప్రధాన పార్టీ అభ్యర్థుల నామినేషన్‌దాఖలు

కోవూరు నియోజకవర్గం లోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఇప్పటివరకు మూడు నామినేషన్లు దాఖలు అయినట్టుగా ఆర్ఓ సేతు మాధవన్ తెలిపారు. వైఎస్ఆర్సిపి నుంచి రెండు నామి నేషన్లు దాఖలైనట్లు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, నల్లపురెడ్డి రజిత్ కుమార్ రెడ్డి. అలాగేటిడిపి పార్టీ నుంచి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపిన ఆర్ఓ సేతు మాధవన్ తెలిపారు.

## టీడీపీలోకి కొనసాగుతున్న వలసల జోరు

### మాజీ మంత్రి నారాయణ హుషారు

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:**నెల్లూరు సిటీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకివలసలజోరు కొనసాగుతోంది. దీంతో...వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి షాక్ లషాక్‌లు తగులుతున్నాయి.నెల్లూరు నగరం గోమతి నగర్ లోని నారాయణ క్యాంప్ కార్యాలయంలోమాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్:పొంగూరు నారాయణ సమక్షంలో గూడూరుశ్రీధర్‌రెడ్డిఆధ్వర్యంలో8వ డివిజన్‌కి చెందిన షేక్షఫీమిత్రబృందంతో పాటుపలువురు వైసీపీవాలంటీర్లుటీడీపీతీర్థంపుచ్చుకున్నారు.వారందరికి నారాయణ టీడీపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి అభినందించారు.చంద్రబాబు పాలన మెచ్చితమపార్టీలో చేరు తుండడం నిజంగా సంతోషంగా ఉందని నారాయణ తెలిపారు. టీడీపీలో చేరే ప్రతీ ఒక్కరికి సముచిత స్థానంతో పాటు గౌరవం ఉంటుందని భరోసా ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో టీడీపీ ఎన్టీఏ కూటమి విజయానికి ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.

## ఇండియా కూటమిని గెలిపించండి

### సిపిఐ సిపిఎం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ మొహిద్దిన్

**విశాలాంధ్ర- కందుకూరు రూరల్ :** ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఇండియా కూటమిలో భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీ కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ గౌస్ మొహిద్దిన్ కోరారు. గురువారం మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీ కందుకూరు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ దేశంలో లౌకిక ప్రజాతంత్ర శక్తులు విచ్చిన్నానికి మోడీ ప్రభుత్వం పని చేస్తుందని ,భారతదేశం మత రాజ్యంగామోడీ పాలనలో పరిణమించిందని ,ఇది ముస్లింలకు తీవ్రమైన ఇబ్బందిని కలిగించే చర్యని, సయ్యద్ గౌస్ మొహిధీన్ విమర్శించారు .మోడీ పరిపాలనలో సామాన్యుడు మరింత సామాన్యుడుగా చితికి పోతున్నాడని, ధనవంతులు మరీ ధనవంతులుగా ఆవిర్భవిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాలకొండయ్య మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని తదితర పార్టీలు కలిసి ఇండియా బ్లాక్ ఏర్పాటు చేసి తద్వారా దేశంలో బిజెపి పాలనకు చరమగీతం పాడాలని తద్వారా రాజ్యాంగ పరిరక్షణ చేయడం మన బాధ్యతని అందుకే ఇండియా కూటమి మీద ఎన్నికల్లో పోటీ చేస్తున్నాము అనిఅన్నారు సిపిఎం నాయకులు జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలన పోవాలంటే ఇండియా కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలని ఆయన అన్నారు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ దేశ రాష్ట్ర పరిస్థితులు మెరుగుపడాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని మతతత్వ పార్టీలను పారద్రోలిరాజ్యాంగాన్ని పరీక్షించుకోవాలంటే ఇండియా కూటమి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థుల్ని గెలిపించుకోవాలని ఆయన అన్నారు ఎస్.కె గౌస్ మాట్లాడుతూ సిపిఐ సిపిఎం కాంగ్రెస్ బలపరిచిన కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ మొహి ద్దిన్‌ను గెలిపించాలని ఆయన అన్నారు ఈ కార్య క్రమంలో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలైన సిపిఐ. నాయకులు బి.సురేష్ మాలకొండయ్య, వై ఆనంద మోహన్ బాల బ్రహ్మాచారి సిపిఎం. నాయకులు జి. వెంకటేశ్వర్లు, ఎస్కే గౌస్ జి వి బి కుమార్ కాంగ్రెస్ నాయకులు చింతర బోయిన నరేష్ పాల్గొన్నారు

## ఈనెల 24 లోగా తుది ఓటరు జాబితా-జిల్లా ఎన్నికల అధికారి

**విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు :** జిల్లాలో పెండింగ్ లోఉన్నఓటరుదరఖాస్తులను ఈనెల 24 లోగా పరిష్కరించి తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ వెల్లడించారు.గురు వారం ఎస్ ఆర్ శంకరన్ విసి హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 20, 53,397 మంది ఓటర్లుగా నమోదై ఉన్నారని, ఈనెల 14 తో నూతన ఓటు నమోదుకు గడువు ముగిసిందని, ఓటు నమోదు కోసం వచ్చిన ఫామ్-6, ఓట్ల షిఫ్టింగ్ కోసం వచ్చిన ఫామ్-8 దరఖాస్తులను పరిష్కరించి ఈనెల 24లోగా తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామన్నారు. నామినేషన్లకు సంబంధించి ఈనెల 25 చివరి తేదీ అని, 26న స్క్రూటీని, 27, 28 సెలవు దినములు కావున 29వ తేదీ ఒక్కరోజు మాత్రమే ఉపసంహరణకు గడువు ఉంటుందని కలెక్టర్ చెప్పారు. 29వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు ఉపసంహరణ గడువు ముగిసిన వెంటనే, మధ్యాహ్నం 3.15 గంటలకు అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తామన్నారు. ఇప్పటినుంచి అభ్యర్థుల వాహనాలకు మాత్రమే ప్రచారానికిఅనుమతి ఉంటుందని, ఆర్వోకార్యాలయాల్లోఅనుమతులు పొందాలని పేర్కొన్నారు. అలాగే పార్టీ జిల్లా ప్రెసిడెంట్‌కు మాత్రం ఒక వాహనానికి అనుమతి ఉంటుందని, దీనికి జిల్లా కలెక్టర్ వద్ద అనుమతి పొందాలని చెప్పారు. నామినేషన్లు ప్రారంభమైనప్పటి నుంచి ఖర్చులన్నీ లెక్కల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. సెక్షన్ 127-ఎ ప్రకారం పత్రికల్లో ఇస్తున్న ప్రకటనలకు తప్పనిసరిగా పబ్లిషర్ పేరును ముద్రించాలని సూచించారు. జిల్లాకు ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు విచ్చేసారని, త్వరలోనే పోలీసు, జనరల్ అబ్జర్వర్లు కూడా రానున్నట్లు చెప్పారు.ఇంటింటి ప్రచారానికి అనుమతులు అవసరం లేదని, సమీప పోలీ స్ స్టేషన్, సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాల యంలో సమాచారం మాత్రం తప్పకుండా ఇవ్వాలని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఓట్లను ఫెసిలి టేషన్ సెంటర్లోనే వేయాలని, సిఆర్పిఎఫ్, ఆర్మీ మొదలగు సర్వీసు ఓటర్లుమాత్రమేపోస్టులో పంపనున్నట్లు కలెక్టర్ చెప్పారు. నామి

2

## ప్రారంభమైన నామినేషన్ల ఘట్టం

(మొదటి పేజీ తరువాయి)

ఎస్పి ఆరిఫ్ హఫీస్ మాట్లాడుతూ జిల్లాలోఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నాటినుండి ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేస్తున్నా మన్నారు.జిల్లాలోస్వేచ్ఛగా, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి పోలీసు యంత్రాం గం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. జిల్లాలో నగదు, మద్యం అక్రమ రవాణా జరగకుండా 18 చెక్ పోస్ట్ లను జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు ఒక కోటి 78 లక్షల రూపాయల నగదునుచెక్ పోస్టుల్లో తనిఖీలు చేపట్టి సీజ్ చేయడం జరిగింది అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ అంజన సిన్హా,జిల్లా రెవెన్యూ అధికారిఎస్. లవన్న తదితరులు పాల్గొన్నారు.

## తుది ఓటరు జాబితా-జిల్లా ఎన్నికల అధికారి

(మొదటి పేజీ తరువాయి)

నేషన్లు దాఖలు చేసే సమయంలో ఆర్వో కార్యాలయం గేటు నుంచి 100 మీటర్ల అవతల వరకు మాత్రమే వాహనాలనుఅనుమతి వుంటుందని, 100మీటర్లలోపుమూడువాహనాలకు అనుమతి వుంటుందని, గేటు నుంచి అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే అనుమతి వుంటుందని కలెక్టర్ చెప్పారు.ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంజనాసింహ,డిఆర్ఓలవన్న,రాజకీయపార్టీల ప్రతిని ధులు వైయస్సార్సీపి నుంచిజి నారాయణ, టిడిపి నుంచి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, రసూల్, బిజెపి నుంచి శ్రీనివాస్, కాంగ్రెస్నుంచి బాల సుధాకర్,సీపీఎం నుంచి అజయ్‌కుమార్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, ఎన్నికల విభాగం అధికారులు ఆషర్, అశోక్ పాల్గొన్నారు.

## రాపూరులోని షిరిడీ సాయినాథుని సన్నిధిలో అన్నదానం

**విశాలాంధ్ర-రాపూరు:** రాపూరులోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ శిరిడీ సాయి నాథుని సన్నిధానం లో ప్రతి గురు వారం ఉభయ దాతల దాతృత్వం తో అన్నదానం మహోత్సవం జరు గునని ఆలయ కమిటీ తెలియజెసారు. అందులో బాగంగా గురువారం అన్ని ప్రసాద ఉభయదాత సింహపు రి స్కూల్ కరస్పాండెంట్ కసరం మ హేశ్వర రెడ్డి జరిపించి స్వయంగా పాల్గొ నడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మ కర్త బత్తిన రమణ రెడ్డి , జెమ్స్ కరస్పాండెంట్ బులగాకుల మునేద్ర రెడ్డి, సాయి బాబా అర్చుకులు బాలాజీ స్వామి మరియు భక్త బృందం పాల్గొనడం జరిగింది.ఆలయ కమిటి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

## జిల్లా కుష్టు నియంత్రణ అధికారి ఆకస్మిక తనిఖీ

**విశాలాంధ్ర-బిట్రగుంట :** బోగోలుమండలం కోవూరుపల్లి ప్రాధమికఆరోగ్యకే0ద్రాన్నిగురువారం జిల్లాలెప్రసీ,ఎయిడ్స్ మరియు టీబి అధికారి డాక్టర్ ఎస్ కే ఖాదరవల్లి ఆకస్మికంగాతనిఖీ చేశారు, ఈ తనిఖీలో భాగంగా టిబి, లెప్రసీ ఎయిడ్స్ వ్యాధుల చికిత్సవిధానం అమలుకుసంభందించిన రికార్డులను పరిశీలించారు,ల్యాబ్ టెక్నీషియన్ మరియుసిబ్బందికి పలుసూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోవూరుపల్లి వైద్యులు జిహారిక,నిత్యప్రశాంతి,ప్రవీణ్ కుమార్, రాజశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మేతపోరంబోకు ఆక్రమణ యత్నం..అడ్డుకున్న గ్రామస్తులు

**విశాలాంధ్ర-చిల్లకూరు:** బూదనం గ్రామ పంచాయతీ మేతపోరంబోకు భూముల కబ్జాకు గురువారం,కొందరు ప్రయత్నించడంతో గ్రామస్తులు ఐకమత్యంతో అడ్డుకున్నారు. విఆర్వో భాస్కర్ కు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకొని గ్రావెల్ టిప్పర్ ను చిల్లకూరు పోలీసుస్టేషన్కు తరలించారు. ఎస్ఐ అంజిరెడ్డితో మాట్లాడగా తాను మద్యాహ్నం వరకు పై అదికారుల అనుమతి తీసుకుని వ్యక్తిగత పనులలో ఉన్నట్లు, తాహాశీల్దారు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. విఆర్వో భాస్కర్ మాట్లాడుతూ సర్వేనంబర్ 214 మరియు 215 లుగా గుర్తించడం జరిగిందిఅని, విషయం తాహాశీల్దారు ద్రుష్టికి తీసుకుని వెళ్లి హెచ్చరిక బోర్డు పెడతామని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ మేతపోరంబోకు, గిరిజన స్మశానవాటిక ఆక్రమణకు ప్రయత్నంచేస్తున్నారని ఎట్టిపరిస్థితుల్లో ఇది జరగనివ్వమని పేర్కొన్నారు. గిరిజన స్మశాన ఆక్రమణల విషయం ఇప్పటికే గిరిజనులు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ కు వినతిపత్రం ఇచ్చారని తగు చర్యలుతీసుకోవాలని కోరారు అని తెలిపారు.

# ఎన్నికల విధి నిర్వహణపై ఎస్పీ దిశానిర్ధేశం

### సెబ్ అధికారుల సమావేశంలో యస్పి అరీఫ్ అఫిజ్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సెబ్అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా యస్పి.జిల్లాలో పని చేస్తున్న సేబ్ అధికారుల వివరాలు, వారివిధి నిర్వహణపనితీరు సంబంధిత పోలీస్ స్టేషన్లపరిధిలగురించి తెలియ జేసారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించినిర్వర్తించాల్సిన ఎన్ఫోర్స్మెంట్ కార్యాచరణపై స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులకు దిశానిర్దేశం ఎన్ఫోర్స్మెంట్ ముమ్మరంచేసి అక్రమ మద్యం,నాటుసారా, గంజాయి, పేకాట, నిషేధిత మత్తుపదార్థాలు అమ్మకం వంటి చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యక్రమాలపైఉక్కుపాదం మోపాలి.అక్రమ మద్యం రవాణా, నాటు సారా తయారీ, మాదక ద్రవ్యాల విక్రయంకు సంబంధించినసమాచారాన్ని సేకరించేలా నిఘావ్యవస్థలను పటిష్టపరుచు కొని,ఆకస్మికంగాదాడులుజరిపిసీజ్ చేయాలి. ఎంసిసినిబంధనల పట్ల సంపూర్ణ అవగాహన కల్గి ఉండి, ఎన్నికల నియమావళికి కట్టుబడి విధులు నిర్వర్తించాలి.చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహించే అధికారులు సమయ స్ఫూర్తితో వ్యవహరిస్తూ, అప్రమత్తంగా ఉంటూ లిక్కర్ జిల్లాలోకి అక్రమంగా ప్రవేశించకుండాసరిహద్దు స్టేషన్లలో గట్టి నిఘా పెంచాలి.మద్యం స్టాక్ పాయింట్లు, బార్, రెస్టారెంట్లను తరచూతనిఖీ చేసిఏమైనా అవకతవకలనుగుర్తించిన ఎడల ఆకస్మిక దాడులు నిర్వహించాలి. ఎన్నికలను ప్రలోభ పెట్టె వస్తువుల డంపులను గుర్తించి, జాయింట్ రైడ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు దాడులు నిర్వహించాలి.విధులలోనిష్పక్షపాతంగావ్యవహరిస్తూఅధికారులు సమన్వయంతో కలిసిఅప్రమత్తంగావిధులునిర్వహించిపోలీస్ శాఖకు మంచి పేరుతీసుకు రావాలి.అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి ఘటనలు జరగకుండా ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులకు దిశ నిర్దేశించారుఈ సమావేశంలో జిల్లా అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య,కె బాబు,శ్రీధర్ జిల్లాలోనిసేబ్ఇన్స్పెక్టర్లు, ఇతరఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నోఉద్యమాలకు అండగా నిలిచా.. మార్పు రావాలంటే గెలిపించండి

### కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల రాజు

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** నెల్లూరు జిల్లాలో కలెక్టర్ గా పనిచేసే సమయం లోప్రజలమనసులుగెలుచుకున్నాను. పేద ప్రజల బాగుకోసం కాంగ్రెస్ ఎన్నో చట్టాలుతీసుకువచ్చింది. జాతీయస్థాయిలో వామపక్షాలుతో కలుపుకుని జాతీయ సలహా మండలి లో సభ్యుడిగా పనిచేసి పేదలకోసంఎన్నో చట్టాలు తీసుకు వచ్చాను.గతంలో అధికారిగానేనుపనిచేసిన అనుభవంతో నెల్లూరు పార్లమెంటు నుఏ విధంగా అభివృద్ధి చేయాలో అవగాహన వుంది. అని కొప్పోలు రాజు తెలిపారు నెల్లూరులోని హెటల్లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూప్రజలు నాకుఎంపీ గా అవకాశం ఇస్తే నెల్లూరు పార్లమెంటు ను అభివృద్ధి చేశానేను జిల్లా కలెక్టర్ గా పని చేసే సమయంలో ప్రతి సోమవారం ప్రజలసమస్యలు తెలుసు కునేందుకు అధిక సమయం కేటాయించాసమాజం లో చదువులేని వారికి నిరక్షరాస్యత పోగొట్టే దానికి నెల్లూరు జిల్లా కేంద్రంగా సాక్షరత విద్యా (వయోజన విద్యకు) శ్రీకారం చుట్టాను .యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు రావలన్నా,ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలి అన్నా ఎంపీగా నాకు అవకాశం కల్పించండి..మహిళలుచదువుతో పాటు సారాయి నిర్మూలన లక్ష్యంగాసారాయిఉద్యమం చేపట్టినప్పుడు నా వంతుగా అండగా నిలిచాపేద మహిళల అభివృద్ధికి పెద్ద పీట వేస్తా. అని అన్నారు ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి కొవ్వూరు నెల్లూరు రూరల్ లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మోహన్, ఫయాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి బాల సుధాకర్ పత్తిసీతారాం, కాంగ్రెస్ సేవా అధ్యక్షులు అనిల్ లతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాంకూరు సబ్ పోస్ట్ మాస్టర్‌గా పని చేసిన అలివేలి మంగమ్మకు జైలు శిక్ష -ఎస్ఐ మాల్యాద్రి

**విశాలాంధ్ర-రాపూరు:** మండలంలోని రాంకూరులో 2014 సంవత్సరంలో బ్రాంచ్ సబ్ పోస్ట్ మాస్టర్‌గా పని చెస్తుం డిన వివి ఎస్ అలి వెలి మంగ మ్మ కు 2 సంవత్సరాలు జైలు శిక్ష 2వెలు జరిమానా విదిం చారని రాపూరు ఎస్ ఐ మాల్యాద్రి ప్రెస్ మీట్ లో తెలియ జెప్పారు. పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ మా ల్యాద్రి విలేఖర్ల సమావేశంలో మాట్లా డుతుతేది 11.10.2014 రాంకూరు గ్రామంలోపోస్ట్ ఆఫీస్‌లో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా పని చేస్తున్న వివి ఎస్ అలి వేలి మంగమ్మ, వయసు 43 సం.రాలు అను వారు ప్రజలు తమ ఖాతాలో జమ చేయమని ఇచ్చిన ఆర్ డి డబ్బులను వారి ఖాతాలలో జమ చేయకండా తన సొంత అవ సరాలకు వాడుకోన్నారని రాపూరు పోలీస్ స్టేషన్ నందు పిర్యా దు చేయగా సదరు పిర్యాదు మేరకు రాపూరు పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 159/2014 సెక్షన్ 406 ఐపిసి గా అప్పటి రాపూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా షేక్ కరిముల్లా కేసు న మోదు చేయగా తదుపరి ఎస్ఐగా వచ్చిన బి.లక్ష్మణ రావు, విచారణ చేసి ఛార్జ్ షీట్ కోర్ట్ నందు దాఖలు చేయగా,వెంకటగిరి కోర్ట్ నందు సి సి నెంబర్ 296/2018 మేరకు పబ్లి క్ ప్రాసెక్యూటర్లు అయిన లక్ష్మీనారా యణ, శ్రీ. కేదరినాద్ కేసులో పిర్యా ది, పోలీసు వారి తరుపున వాదన లు వినిపించగా సదరు కేసులో వాద నలు విన్న వెంకటగిరి కోర్ట్ మేజిస్ట్రే ట్ గారు ఓ.అనుషా తేది 14.04. 2024 అలి వెలి మంగమ్మ పై నేరం రుజువు కావడంతో ముద్దాయి అ యిన అలివేలి మంగమ్మ అను ఆమెకి 02 సం.రాల సాదారణ జైలు శిక్ష, 2,000 జరిమానా విధించడమైనదిని తెలియజెసారు.

### పది లక్షల విలువ చేసి మద్యం స్వాధీనం

**విశాలాంధ్ర -చిత్తూరు:** జిల్లా కేంద్రమైన చిత్తూర్ నగరం కొండారెడ్డిపల్లి లో కారు షెడ్డులో అక్రమంగా నిల్వ ఉంచిన 10 లక్షలు విలువ చేసే మద్యాన్ని డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ ప్రసన్న సీజ్ చేశారు. కారు షెడ్డులో మద్యం నిల్వలు ఉన్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించి ఈ మధ్యన్ని సీజ్ చేశారు.

### దస్తావేజులు పోయినవి

గుంటూరు సిటి, జెకెసి నగర్, శ్రీనివాస అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.ఇ-1, డోరు నెం.1-2-53ఎ కాపురస్తులు వున్నవ నారాయణ గారి కుమారుడు వున్నవ శ్రీనివాసరావు (సెల్: **94415 04549**). నా పేరిటకు రిజిష్టరు కాబడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీతో కూడిన విక్రయ అగ్రిమెంటు దస్తావేజు **నెం.5985/2021** మరియు దీని యొక్క **లింకు దస్తావేజు నెం.10124/1982** ఒరిజినల్స్‌ను ఒక కవరులో పెట్టుకుని వ్యక్తిగత పనుల నిమిత్తం **ది.14-04-2024**న నెల్లూరు వెళ్లి, అక్కడ నెల్లూరు సిటిలోని కెవిఆర్ పెట్రోల్ బంకు సమీపంలో పోగొట్టుకున్నాను. పైన పేర్కొన్న దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

## అస్మిత చారిటబుల్ ట్రస్టు చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర -రాపూరు : మండలంలోని తుమాయి రోడ్డు సెంటర్‌లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్థానిక అస్మిత చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో కూలింగ్ వాటర్ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశామని అస్మిత ట్రస్ట్ చైర్మన్ చింతకుంట అరుణమ్మ తెలియజేసారు. ఈ సందర్భంగా అరుణమ్మ మాట్లా డుతూ మండల పరిధిలోని చుట్టుప క్కల 10 గ్రామాలకు సెంటర్ అయిన టువంటి తూమాయ రోడ్డు సెంటర్ లోప్రయాణికులు, పాఠశాల విద్యార్థులు ప్రజల అందరినీ దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రతిరోజు చల్లని నీరు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్య క్రమంలో ట్రస్ట్ సభ్యులు తోమాటి మల్లేశ్వరి చింతకుంట లక్ష్మమ్మ, బాలాజీ మెడికల్స్ యాజమాన్యం కొండూరు మహేష్ నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మనుబోలులో కాకాని పూజితమ్మ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - మనుబోలు : మనుబోలులో శుక్రవారం నుంచి రాష్ట్ర మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాని పూజితమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. వినాయక గుడి నుంచి ప్రారంభమవుతుంది. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నాలుగు రోజులు ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది. ఈ ఎన్నికల ప్రచారాన్ని వైసీపీ నాయకులు అభిమానులు కార్యకర్తలు కాకాని గోవర్ధన్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారాన్ని జయప్రదం చేయాలని వచ్చే ఎన్నికల్లో కాకాని గోవర్ధన్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు మీ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైసీపీ రాష్ట్ర నాయకులు, మనుబోలు ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు ముంగర రవీంద్రరెడ్డి, దువ్వూరు సుధాకర్ రెడ్డి, వైయస్సార్ జిల్లా సేవాదళ్ సెక్రెటరీ గుంజ రమేష్ తదితరులు కోరారు.

## బుర్రాకు విశ్వబ్రాహ్మణ సంఘం సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఎన్నికల ప్రచారం కార్యక్రమం లో భాగంగా కందుకూరు పట్టణంలోని 17వ వార్డు ఎన్నికల ప్రచారంలో కందుకూరు నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి బుర్రా మధుసూదన్ యాదవ్ కి సంపూర్ణ మద్దతు తెలియజేసిన విశ్వబ్రాహ్మణులు సంఘం ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు అంజూరి ప్రసాద్ రావు, ఆలయ ప్రెసిడెంట్ ఎదురూరి రాజేశ్వర చారి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వడ్లమాని శేఖర చారి, మరియు ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## కాకర్ల సురేష్‌ను గెలిపించండి :మాజీ ఏఎంసి మన్నేటి

విశాలాంధ్ర- ఉదయగిరి : మండల పరిధిలోని సంజీవ రాజు పల్లి గంగుల వారి చెరువుపల్లి చెర్లోపల్లి గ్రామాల్లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మాజీ ఏం సి చైర్మన్ మన్నేటి వెంకట్ రెడ్డి గురువారం తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్ ని నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు కావాలన్నా రైతులకు గిట్టుబాటు ధర కావాలన్నా నియోజకవర్గంలో ఆగిపోయిన అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## బుర్రాకు బ్రహ్మరథం పట్టిన ఓగూరు..కదం తొక్కిన వైసీపీ శ్రేణులు

### మంగళ హారతులు పట్టిన మహిళలు

### ఆత్మీయ సమావేశంలో బుర్రా మధుసూదన్ యాదవ్‌కు ప్రేమాభిమానాలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : స్థానిక కందుకూరు మండలం ఓగూరు గ్రామంలో ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన బుర్రా మధుసూదన్ యాదవ్ కు కనీవిని ఎరుగని రీతిలో ఓగూరు పంచాయతీ లోని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా బ్రహ్మరథం పట్టారు. సంక్షేమాన్ని ఎటువంటి వివక్షత లేకుండా అమలు చేసిన జగనన్న మాటమీద కందుకూరు నియోజకవర్గానికి విచ్చేసిన మీ పట్ల మేము బాధ్యతగా ఉండి గెలిపించుకు తీరుతామని ఆత్మీయ సమావేశ సందర్భంగా పేరుపేరునా నాయకులు కార్యకర్తలు అభిమానులు పరిచయం చేసుకొని బుర్రా పట్ల అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ గౌరవ శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఏ విధంగా అయితే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు, సంక్షేమాన్ని ప్రతిగడపకు అందించారో, శాంతి భద్రతలను ఎలా కాపాడుకుంటూ వచ్చారో అదేవిధంగా పని చేస్తానని అన్నారు. నియోజక వర్గంలో ఉన్న పార్టీ నాయకులకు కార్యకర్తలకు వారికి దక్కవలసిన గౌరవాన్ని అందిస్తానని మీరు నాపట్ల చూపిన ప్రేమాభిమానాలకు జగనన్న సైనికుడిగా నియోజకవర్గ సేవకుడిగా సేవలందిస్తానని చెప్పారు. అసెంబ్లీ అభ్యర్థిగా నాకు పార్లమెంట్ అభ్యర్థిగా విజయసాయి రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బుర్రా మధుసూదన్ యాదవ్ కోరారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తొట్టెంపూడి అనసూయమ్మ, మండల పార్టీ అధ్యక్షులు గంగవరం వెంకట్రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ తోకల కొండయ్య, జె సి యస్ కోఆర్డినేటర్ చీమల వెంకటరాజా, ఎంపీపీ ఇంటూరి సుశీల, సర్పంచ్ యనమాద్రి కొండమ్మ వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులుతొట్టెంపూడి శ్రీనివాస రావు, ఇంటూరి మాధవరావు, దగ్గు మాటి కోటయ్య, యనమాద్రి సుబ్బారావు, అత్తంటి వీర వసంతరావు, కూనం సింగారెడ్డి, కూనం రామకృష్ణారెడ్డి, పూసపాటి జగన్, కుందూరు శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గుళ్లా రోశయ్య మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు దారి పొడవునా మంగళ హారతులు ఇచ్చి పూలు చల్లుతూ బాణాసంచి పేల్చి తప్పెట్లు తాళాలతో ఘన స్వాగతం పలికారు. ఓగూరు గ్రామంలోని ప్రసన్నాంజనేయ స్వామిని దర్శించుకున్నారు.

## ఆరుగురు వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-లింగసముద్రం : జగనన్న గెలుపు కోసం గురువారం లింగసముద్రం మండలం నుంచి ఆరుగురు రాజీనామా పత్రాలు అందజేశారు. వారిలో ఒకరు తిమ్మారెడ్డి పాలెం. బుంగ జక్రియ లింగ సముద్రం పంచాయతీకి సంబంధించి ఐదుగురు. కల్లకుంట ఓంకారం, గంగోలు మణికుమార్, మద్ది శెట్టి మాధవ, బోడి మహేష్, తోపురి సురేష్, వీరందరికీ కృతజ్ఞతలు. మీ సేవలు మరువలేం. మీ అందరికీ పార్టీ అండగా ఉంటుందని వైసిపి నాయకులు పేర్కొంటున్నారు.

### ఒక నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-ఉదయగిరి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యం లో గురువారం నామినేషన్ల పర్వం ప్రారంభమైంది తొలి రోజు ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఒక నామినేషన్ దాఖలైంది. కొండాపురం మండలం కొమ్మి గ్రామానికి చెందిన చెరకూరి వేణుగోపాల్ (నాని )తన అనుచరులతో కలిసి వచ్చి ఇండిపెండెంట్ అభ్యర్థిగా స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని తాగునీటి సాగునీటి తీర్చేందుకు కృషి చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకునిగా కార్యకర్తగా పనిచేశానని ఆ పార్టీ తరపున పోటీ చేయాలని పార్టీ పెద్దల్ని కోరారని వారు అంగీకరించకపోవడంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ తెలిపారు.

## గడపగడపకు వైసిపి ముమ్మర పర్యటన

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గడపగడపకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం గురువారం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి కోడలు నిహారిక రెడ్డి ఇంటి ఇంటికి తిరిగి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రతి ఇంటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు నాలుగు రోజుల నుంచి పట్టణంలో నిహారిక రెడ్డి ప్రచారం చేస్తున్నారు ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందంతో లను సైతం లెక్కచేయకుండా ఆమె స్థానిక మహిళలతో కలిసి ప్రచారం సాగిస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి జడ్పిటిసి మోడీ రామాంజనేయులు గ్రామపంచాయతీ సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం ఉపసర్పంచ్ షేక్ ముర్తుజ హుస్సేన్ వత్తు బోర్డు డైరెక్టర్ గడాల్లి ఎస్తాని దాసరపల్లి సర్పంచ్ సయ్యద్ గౌస్ మొహిద్దీన్ కృష్ణం పల్లి సర్పంచ్ అక్కి ప్రమీల వార్డ్ సభ్యులు ఉప్పుటూరు శీను మాజీ సర్పంచ్ లు అక్కుల్ రెడ్డి మూలె సుబ్బారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గానుగుంటపల్లి శ్రీనివాస్ రెడ్డి సలీం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు మహిళలు పాల్గొన్నారు

## వృద్ధులు వికలాంగులకు దరఖాస్తులు పంపిణీ

విశాలాంధ్ర- మనుబోలు : మనుబోలు మండలంలో వృద్ధులు వికలాంగులకు ఓటు వినియోగించుకునేందుకు సెక్టార్ అధికారులు గురువారం ఇంటింటికి తిరిగి దరఖాస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెక్టార్ అధికారి నాగార్జున రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 85 ఏళ్లు దాటిన వృద్ధులు వికలాంగులు ఓటు హక్కుని ఇంటి వద్దనే వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవడంలో భాగంగా అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. ఓటర కు అనుకూలంగా ఇంటి వద్ద కానీ పోలింగ్ బూత్ వద్ద కానీ ఓటు వినియోగించుకోవచ్చని సూచించాం అన్నారు. ముఖ్యంగా వృద్ధులు వికలాంగులకు ఈ అవకాశం వర్తిస్తుందని పేర్కొన్నారు. మనుబోలు మండలంలో సుమారు 500కు పైగా వికలాంగులు వృద్ధులు ఉండవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎట జహీర్ భాషా, మురళి తదితర అధికారులు ఉన్నారు.

## నేడు కందుకూరులో బుర్రా మధుసూదన్ పర్యటన

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: ఈనెల 19వ తేదీన వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారి పల్లి, చుండి , అమ్మ పాలెం పంచాయతీలో కందుకూరు వైకాపా అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అయ్యవారి పల్లి సాయంత్రం 4-గంటలకు, చుండి 5-30 నిమిషాలకు, కాకర్ల పాలెం 6-30 నిమిషాలకు, అమ్మపాలెం 7-30 నిమిషాలకు, 8-30 నిమిషాలకు బంగారకప్పాలెం గ్రామాల్లో పర్యటించనున్నారు. కావున ఈ కార్యక్రమానికి జెడ్పిటీసి సభ్యులు, ఎంపీపి, మండల జెసీయస్ కన్వీనర్, ఆయా గ్రామాల సర్పంచ్ లు,ఎంపీటీసీ సభ్యులు,సచివాలయ కన్వీనర్లు, గృహసారదలు, మండలంలో వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వలేటివారిపాలెం వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీరస్వామి కోరారు.

## అగ్నిప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర - రాపూరు : అగ్నిమాపక వారోత్సవాలలో 5వ రోజు గురువారం పాఠశాలల్లో అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు.రాపూరు లోని కరుణామయి విద్యాలయంలో ప్రధానోపాధ్యాయులు శంకరయ్య అధ్వార్యాన,విద్యార్థులకు,ఉపాధ్యాయులకు, సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అనంతరం సందేహాలను తీర్చే కరపత్రాలను పంపిణీ చేశారు. గోడ పత్రాలను కనపడేలా సిబ్బందితో కలసి అంటించామని స్థానిక అగ్నిమాపక అధికారి వి.కుప్పయ్య తెలియ జేసారు.

## పాలవంచి మధువన్ గ్రూప్ అధినేత టిడిపిలో చేరిక

### కాకర్లసురేష్ సమక్షంలో కాకోల్లు నాగేశ్వరావు టిడిపి తీర్థం

**విశాలాంధ్ర-వరికుంటపాడు** :వరికుంటపాడు మండలం కాకొల్లు వారి పల్లె గ్రామానికి చెందిన పాలవంచి మధువన్ గ్రూపు అధినేత కాకొల్లు నాగేశ్వరరావు ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ముందుగా కాకొల్లువారి పల్లె గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ తర్వాత కాకోల్లు నాగేశ్వరరావు నివాసంలో నాగేశ్వరరావు గారికి కాకర్ల సురేష్ తెలుగుదేశం కండువా కప్పి పార్టీలోనికి సాధారణంగా ఆహ్వానించారు. నాగేశ్వరరావు ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి ముఖ్య అనుచరుడు. పాలవంచి మధువన్ గ్రూప్ అంటే రాష్ట్రంలో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్న బ్రాండ్ ఆ గ్రామంలో నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ లో చేరడంతో వైసిపి ఖాళీ అయిపోయింది.ఆ గ్రామం మొత్తం టిడిపి మయం అయింది. తెలుగుదేశం వీరాభిమానులమైన మేము కొన్ని అనివార్య కారణాలవల్ల చంద్రశేఖర్ రెడ్డి వెంట నడిచామని తెలుగుదేశం పార్టీలో చేరడం తిరిగి పుట్టింటికి వచ్చినంత సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కాకర్ల సురేష్ని గెలిపించడమే మా ప్రధమ కర్తవ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు క్లస్టర్ ఇంచార్జ్ పోకా మహేష్ మాజీ కన్వీనర్ బాల గురువారెడ్డి జడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర బాబు జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఓబులాపురం ప్రసన్న కుమార్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాసులు గొడుగులూరి మాలకొండ రాయుడు గొడుగులూరి గోపీచంద్ కె రమణయ్య కాకొల్లు సాయిబాబా కె మహేష్ టిడిపి సీనియర్ నాయకులు బ్రహ్మయ్య నాగేశ్వరరావు కర్నాటి కొండలరావు పావులూరి మాలకొండయ్య ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## టిడిపి కార్యాలయంలో...సుదర్శన నారసింహ యాగం

**విశాలాంధ్ర -కందుకూరు రూరల్** : కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య దంపతులు సుదర్శన నారసింహ యాగం నిర్వహించారు. కందుకూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన క్రతువుకు.. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించారు. అత్యంత ప్రజాదరణ పొంది, తద్వారా విఘ్నాలను తొలగించుకుంటూ... చేపట్టబోయే ప్రతికార్యంలోనూ ఘనవిజయం సాధించడమే.... ఈ సుదర్శన నారసింహ యాగం అంత రార్థం.ఈ సందర్భంగా గణపతి పూజ, సుదర్శన ఆరాధన, నవ గ్రహ ఆరాధన, అష్టదిక్పాలక ఆరాధన, సుదర్శన స్నపన తిరుమంజనం, పూర్ణాహుతి కార్యక్రమాలను వేదమంత్రోచ్చారణల మధ్య పరిసమాప్తం చేశారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఇం టూరి నాగేశ్వరరావు ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలుపొం దాలని... యాగంలో పాల్గొన్న 11 మంది రుత్వికులు ఆయనకు సంపూర్ణ ఆశీర్వచనాలు అందజేశారు.

## చంద్రబాబు జన్మదిన వేడుకలను విజయవంతం చేయండి

**విశాలాంధ్ర-ఉదయగిరి** : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 20న జరుగు జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శాంతి కుమారి పలువు నిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20న ఉదయగిరిలో చంద్రబాబు నాయుడు జయంతి వేడుకలు జరుగుతాయని ఈ వేడుకలను విజయవంతం చేయు టకు నియోజవర్గ మహిళ నాయకులు కార్యకర్తలు పార్టీ నాయ కులు అభిమానులు చేయాలన్నారు.

## అరుణ శ్రీలక్ష్మికి న్యాయం జరిగేంత వరకు పోరాటం-ఏఐటీయూసీ

**విశాలాంధ్ర -నెల్లూరు** : కావలికి చెందిన కత్తిఅరుణ శ్రీలక్ష్మికిజరిగిన అన్యాయంపై అధికారులదృష్టికి తీసుకెళ్తే వారు తిరిగి బాధితులను, ప్రశ్నించిన నాయకులపైకేసులు పెడతామని బెదిరించడం చాలా దారుణం అని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ అన్నారు. నెల్లూరు సిపిఐ ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పెనుమల్లి శంకర్ కిషోర్ మాట్లాడుతూ కావలి చెందిన కత్తి శ్రీనివాసులు భార్య అరుణ శ్రీలక్ష్మి ఆమెకి అనారోగ్య రీత్యా కావాలిలో ఓ ప్రైవేట్ హాస్పిటల్లో ఈనెల7వ తేదీన చికిత్సకు వెళ్లారన్నారు. ఆ డాక్టర్ ఫోకస్ డయాగ్నల్టిక్ సెంటర్కి ఎంఆర్ఐ స్కాన్ రాశారు. అందుకు స్కాన్సెంటర్లో 6000 తీసుకున్నారు. ఎటువంటి బిల్లు ఇవ్వలేదు. వాళ్ళుఇచ్చిన తప్పుడు రిపోర్టు ద్వారా చేసిన వైద్యంవలన వల్ల ఆమెకి ఈ రోజున ప్రాణాపాయ పరిస్థితిలోకి వెళ్ళిపోయింది. ఈ విషయంపైజిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ ఎం పెంచలయ్యని ఏఐటియుసి ఆధ్వర్యంలో కలసి దీనిమీద విచారణ జరిపి న్యాయం చేయమని కోరడం కోసం వెళ్లడం జరిగింది. ఆయన చాంబర్లో లోకి వెళ్లిన జిల్లా నాయకులను బాధితులను అందరినీ దుర్భాషలాడి బయటకు పొమ్మని చెప్పడం చాలా దారుణమన్నారు. ఈ విషయాన్ని ఖండిస్తూ ఏఐటియుసి మీడియాకు తెలియజేయడం జరిగింది. వైద్య ఆరోగ్యశాఖ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లానాయకులు జరిగిన పరిస్థితులు తెలుసుకోకుండా వాళ్ల డిఎం, హెచ్వో కి అనుకూలంగా మాట్లాడటం అనేదిచాలా సిగ్గుచేటన్నారు. మాకు న్యాయం చేస్తారని ఆఫీస్కి వెళ్తే మమ్మల్ని అగౌరవంగా మాట్లాడింది కాకుండా నెల్లూరు నగరం మూడో పట్టణ పోలీస్ స్టేషన్ రైటర్ చేత ఫోన్ చేయించి మీ మీద కేసు పెట్టామని చెప్పి మమ్మల్ని బెదిరించారని శంకర్ కిషోర్ తెలిపారు.ఇటువంటి చర్యలు చాలా అమానుషం దానిని ఖండిస్తూ బాధితురాలైన అరుణ శ్రీలక్ష్మికి న్యాయం జరిగే వరకూ మా పోరాటం కొనసాగిస్తామని శంకర్ కిషోర్ తెలిపారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లాకన్వీనర్,షేక్.మున్న,బాధితురాలి భర్త కత్తి శ్రీనివా సులు పాల్గొన్నారు

## అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటేయ్యండి

**విశాలాంధ్ర-ముత్తుకూరు** : సర్వేపల్లి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమాన్ని చేసి చూపించిన తన తండ్రి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కుమార్తె పూజిత ప్రజలను కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఓం నగర్, రాజీవ్ గాంధీ కాలనీలలో ఆమె ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో గతంలో ఎవ్వరు చేయని విధంగా తన తండ్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని చేసి చూపించారని ఆమె తెలిపారు. అలాగే మంత్రి అయిన సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ నియోజకవర్గ ప్రజలను ఏనాడు వీడి పోలేదని ఆమె గుర్తు చేశారు. అలాగే పలుమార్లు వివిధ కార్యక్రమాల పేరుతో ఇంటింటికి వచ్చి వారు పొందిన సంక్షేమ పథకాలు వివరాలను తెలుసుకుంటూ, ఎవరి కైనా అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే వారికి వెంటనే మం జూరు చేయించి పంపిణీ చేశాడని ఆమె తెలిపారు. అలాగే ఒక్క మట్టి రోడ్డు కూడా లేకుండా సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండవరపు సుగుణ, సర్పం చులు బూదురు లక్ష్మి, దువ్వూరు హారికా రెడ్డి, అన్నా బత్తిన కృష్ణవేణి, ఎంపీటీసీ సభ్యులు చీకిరి సీనమ్మ, నవీద్ భాషా, నాయకులు కాకుటూరు లక్ష్మణరెడ్డి, జావీద్, గన్నవరపు సూరి, కోదండరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశాన్ని గెలిపించండి

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్** :ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ టీడీపీ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలోని 17, 18 వార్డుల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కందుకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య బంగారమ్మ గుడి ప్రాంతంలో తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. రాబోయే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావును ఆశీర్వదించాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వర రావు 17,18 వార్డుల అధ్యక్షులు దివి శ్రీనివాసులు, నగర జయకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య, కందుకూరు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్, కాకుమాని మాల్యాద్రి, అమర రామలింగయ్య, అత్తింటి మాధవరావు, దివి వెంకటేశ్వర్లు, జంపాల శ్రీకాంత్, బెల్లం వెంకటేశ్వర్లు, ముట్టె రామారావు, కంద్రా శ్రీనివాసులు, దివి కోటేశ్వరరావు, చిమట సుబ్బారావు, ఉన్నం కృష్ణమోహన్, దివి శంకర్, బత్తిన వంశీ, చిడిపోతు కోటేశ్వరరావు, రావి జాలయ్య, వడ్డివల్లి మాధవరావు, దివి ప్రసాదరావు, చిడిపోతు రామానాయుడు, ముప్పవరపు వేణు, షేక్ బాషావలి, సంగా పాండురంగారావు, యద్రా ముసలయ్య, గుమ్మడి బ్రహ్మయ్య, మందా పరిశుద్ధరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీ రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## మల్లూరు సర్పంచ్ బిజెపిలోకి.. పైనాపురం సర్పంచ్ టీడీపీలోకి

**విశాలాంధ్ర-ముత్తుకూరు** : మండలంలోని వైసిపి కి చెందిన మల్లూరు సర్పంచ్ దువ్వూరు విజయకుమార్ రెడ్డి బిజెపి పార్టీలోకి, పైనాపురం పంచాయతీ సర్పంచ్ కావలి విజయ్ కుమార్ టిడిపిలో గురువారం చేరారు. మల్లూరు సర్పంచ్ దువ్వూరు విజయకుమార్ రెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి రాజమండ్రిలో నివాసం కార్యాలయంలో ఆమె సమక్షంలో చేరడం జరిగింది. ఆయనకు ఆమె పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ విషయంపై ఫోన్లో విజయ కుమార్ రెడ్డిని విశాలాంధ్ర సంప్రదించగా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని, రాష్ట్రంలో టిడిపి గానీ, వైసీపీగానే అధికారంలోకి వచ్చిన ఆ పార్టీలు బిజెపికి మిత్రపక్షంగా ఉండడం జరుగుతుందని అందువల్లే తాను బిజెపిలో చేరడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సర్పంచ్ వెంట మాజీ ఎంపీటీసీ సభ్యుడు వేల్పుల రామ్మోహన్ కూడా చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు శ్వేతా రెడ్డి వంశీధర్ రెడ్డి, మండల కార్యదర్శి సంపత్ కుమార్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కాగుటూరు రవీందర్ రెడ్డిలు పాల్గొన్నారు. అలాగే పైనాపురం సర్పంచ్ విజయకుమార్ మాట్లాడుతూ వైసీపీ పార్టీలో సర్పంచ్ గా ఉన్న తనకు తగిన గౌరవం లభించనందుని తాను పార్టీని వేడాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. ఈయన వెంట పంచాయతీలోని 150 కుటుంబాలు టిడిపిలో చేరినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, కార్యదర్శి మల్లి కార్జున యాదవ్, నాయకులు ముని రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, శోభన్, రమేష్ పాల్గొన్నారు.

## సాగరంలో జోరందుకున్న టిడిపి ఇంటింటి ప్రచారం

**విశాలాంధ్ర-అనంతసాగరం** : సార్వత్రిక ఎన్నికల ఘడియలు సమీపిస్తున్న కొద్ది మండల కేంద్రంలో పట్టు సడలకుండా టిడిపి అనుచర గణం కసరత్తు ప్రారంభించారు. టిడిపి అధ్యక్షులు మునగపాటి సునీత ఆధ్వర్యంలో గురువారం స్థానిక మండల కేంద్రంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆత్మకూరు ఆనం రామనారాయణ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఆనంతోనే ఆత్మకూరు అభివృద్ధి సాధ్యమని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అనంతసాగరం ఎంపీటీసీ బుజ్జమ్మ టీడీపీ నాయకులు జనార్దన్ రెడ్డి, శివారెడ్డి, నాయకులు కార్యకర్తలుఅభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేను వారి భార్యను ! నేను ఆయన కూతురును !

### – మొదట్లో సొంత పేర్లు చెప్పని మహిళా ఓటర్లు

### – 28 లక్షల మంది పేర్లు తొలగింపు

**విశాలాంధ్ర-కొండాపురం** : 1950 సంవత్సరంలో భారతదేశం గణతంత్ర రాజ్యాంగ ఆవిర్భవించడానికి ఒక రోజు ముందు అనగా 1950 జనవరి 25న కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పడింది.దేశంలో మొట్టమొదటి పార్లమెంట్ ఎన్నికలు 1951-52 లో జరిగాయి. ఈ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారు చేసిన ఎన్నికల కమిషన్ కు చిత్రమైన సమస్య ఎదురైంది. దాదాపు 8 కోట్ల మంది మహిళా ఓటర్లు నమోదు చేసుకున్నారు. వీరిలో దాదాపు 28 లక్షల మంది తమ సొంత పేర్లు చెప్పలేదు. నేను ఫలానా వారి భార్యను అనో, నేను ఫలానా వారి కుమార్తెననో మాత్రమే చెప్పారు. ఇందుకు కారణం అప్పటి స్థానిక ఆచారాలు, సంప్రదాయాలు. బీహార్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఎక్కువగా ఇలా జరిగింది. పితృస్వామ్య సమాజం నీడ నుంచి మహిళలను విముక్తం చేయడానికి ఎన్నికల కమిషన్ మహిళా ఓటర్లు తమ సొంత పేర్లు తప్పక చెప్పాలన్నది. ఇందుకు మహిళా ఓటర్లకు నెల రోజులు గడువు కూడా ఇచ్చారు. అయినా చాలా మంది మహిళలు తమ పేర్లు చెప్పడానికి ముందుకు రాలేదు. దీంతో ఎన్నికల సంఘం 28 లక్షల మంది వరకు మహిళ ఓటర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. ఇప్పటి 2024 లోక్ సభ ఎన్నికల్లో 47 కోట్ల మందికి పైగా మహిళా ఓటర్లు తమ పేర్లు నమోదు చేసుకోవడం విశేషం.